Regd No. N 43 / M. 3813

గోలకొండ కవులసంచిక
చందాదారులకు ౧ రూపాయి మాత్రము.
గోలకొండ పత్రిక (త్రూపుబజారు, హైదరాబాదు-దక్కన్.)

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

హైదరాబాద నిజాంరాష్ట్ర పరిపాలనము
గోలకొండ బుక్ డిపో (త్రూపుబజారు, హైదరాబాదు.)

హైదరాబాదు - దక్కన్ ౧౪ ఫర్వరి ౧౯౩౮.
శా.శ. ౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర మాఘ శు ౧౪ సోమవారము

సంపుటము ౧౩ | సంచిక ౧౦

బీహారు సంయుక్తరాష్ట్రమంత్రుల రాజీనామాలు

ఫెడరేషన్ శాసనమునందు ప్రజాభిప్రాయానుసారము మార్పులు జరుగువరకు

ఫెడరేషన్ ప్రతిఘటన నిశ్చయము

సంస్థానాధిపతులు వెంటనే సంస్థానములలో బాధ్యతాయుత ప్రభుత్వము నేర్పరచవలయును

సంస్థానములలో కాంగ్రెసుసంస్థల నిర్మాణముగురించి కార్యకారిణీసంఘమువారభిప్రాయము మార్చవలయును

సంస్థానప్రజల పరిషత్తు సమావేశము

[illegible]

రాజకీయ ఖైదీల విడుదలకు

గవర్నరులు అంగీకరించలేదు

రాజీనామా నొసగుటకంటె వేరు గత్యంతరము లేదని సిన్హా ప్రకటించిరి

గవర్నరులు మంత్రివర్గములతో ఏకీభవించకున్న ఇతర రాష్ట్ర ప్రభుత్వములును రాజీనామాల నొసగునని బోసుగారు ప్రకటించిరి

రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయవలయునని కాంగ్రెసు కార్యకారిణీసంఘ తీర్మానమును ఆచరణలోనికి దెచ్చు దృఢనిశ్చయముతో గవర్నరు అంగీకరింపకున్నను బీహారు రాష్ట్ర ప్రధాని శ్రీకృష్ణ సింహాగారు ఉత్తరువులను ప్రకటించిరి. కాని గవర్నరు ఉత్తరువులను ఆచరణలోనికి దెచ్చుటయందు ఆక్షేపణ గలిగించుటచే బీహారు కాంగ్రెసు మంత్రివర్గము రాజీనామా నొసగినది. ఇదే కారణమున సంయుక్త రాష్ట్ర మంత్రివర్గము గూడ రాజీనామా నొసగినది.

ఈవార్త విని కాంగ్రెసు అధ్యక్షుడగు బోసుగారికి తెలుపగా కాంగ్రెసు కార్యకారిణీసంఘ ఆదేశము ననుసరించియే ఈ కార్యమును చేయుచున్నారని తెలిపిరి.

గాంధీ మహాత్ముడు ఈ విషయమున ఎట్టి అభిప్రాయమును తెలుపలేదు.

ప్రభుత్వ వర్గములందు మంత్రి వర్గముల రాజీనామాలకు విచారము తెలుపబడుచున్నది. ఇతర కాంగ్రెసు మంత్రివర్గములు గూడ రాజీనామాల నొసగునని తలపబడుచున్నది.

[illegible]

సంయుక్తరాష్ట్ర మంత్రివర్గ రాజీనామా

[illegible]

గవర్నరు మంత్రులతో ఏకీభవించకున్న?

సుభాషుబోసు అభిప్రాయము

[illegible]

ప్రభుత్వ వర్గమున విచార ప్రకటన

[illegible]

రాజకీయ నిర్బంధితుల విషయము

అఖిల భారత సమస్య గావలయును

బీహారు ప్రధానామాత్యుని నిశ్చయము ప్రశంసింపబడుట

కాంగ్రెసు కార్యకారిణీ సంఘ వివరములు

[illegible]

కాంగ్రెసు నాయకుల మౌనము

[illegible]

ఖారేగారికి ఆజ్ఞాపు సూచన

[illegible]

చార్మినార్ సిగరెట్లు తయారి ఎక్కడ

ముషీరాబాదులోని ఆరోగ్య శాస్త్రోక్తమైన సిగరెట్ ఫ్యాక్టరీ

ఇంతకు పూర్వము 15 సంవత్సరములక్రిందట మహమ్మద్ నజీర్ కుటుంబీకులు, జీవితమందలి స్వల్ప సౌఖ్యదా



మౌల్వీ మహమ్మద్ సుల్తాన్ గారు

యకమగు యీ సిగరెట్ల తయారీని హైదరాబాదుకు తెచ్చిరి.

ప్రథమమున నారాయణ గూడాలో కొంచెముగ మొదలు పెట్టిరి. "చార్ మినార్" సిగరెట్లు, మ. ఘ. వ. ప్రభువుగారి రాజ్యమంతటనే కాక, బ్రిటిషు యిండియాలోను ప్రఖ్యాతి గాంచుటచే, అనేక ప్రదేశములందుగిరాకికి సమకూర్చుటకై యీ కంపెనీని విస్తరింప జేయుటకు మరొకస్థలమునకు మార్చవలసివచ్చెను.

మ. ఘ. వ. ప్రభుత్వమువారిచే పారిశ్రామికోపయోగములకై ముషీరాబాదులో విడువబడిన స్థలమున కొంతభాగము ప్రథమమున చార్ మినార్ సిగరెట్ ఫ్యాక్టరీవల్లనే తీసుకొనబడి, నవీనమైన మిషనరీతో, అనుభవముగల నిపుణుల యాజమాన్యమున యీ కర్మాగారము నిర్మింపబడినది.

'చార్ మినార్' సిగరెట్లయొక్క గుణము ఎల్లప్పుడు ఒకే విధముగా మార్పులేక అతిమనోహరముగా యుండుటయే పై విషయమునకు కారణము.

యీ ఫ్యాక్టరీలో 700 మంది స్వస్థానికులుసక్రమముగా పనిచేయుచున్నారు. ఉద్యోగులందరును యిన్ని సంవత్సరముల అనుభవమునుబట్టి నిగ్గుతేర్చి పర్చబడినవారు.

18 జూన్ 1933 తేదిన మ. ఘ. వ. ప్రభువుగారు యీ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవమును జరిపి, అప్పటినుండియు దీని అభివృద్ధిని కృపతో గమనించుచునే యున్నారు.

పరిశుభ్రత

యీ కర్మాగారమును చూచిన ప్రతివారును, అందు పరిశుభ్రత, జాగ్రత, చక్కని ఏర్పాట్లనుచూచి చాల సంతసించిరి. పని వారందరు అతిశాంతముగాను, నేర్పులోను, పెక్కువత్సరముల అనుభవ ఫలమగు మెషినరీని చాక చక్యముగా నడుపుదురు.

సాహెబ్ జాదా నవాబ్ ప్రిన్స్ బసాలత్ జా బహద్దర్ గారు యిటీవలనే తమరాకచే మా ఫ్యాక్టరీని పవిత్రముచేసి, అందలి పనివారలను, వారి కివ్వబడు సౌఖ్యములను చూచి చాల సంతసించిరి. వారు వ్రాసిన జాబునుండి యీ క్రిందివాక్యమును యిచట పొందుపరచుటకు ఎంతయు సంతసించుచున్నాము

"పనివారలు తమ కార్య నిర్వర్తనమునందు చూపు సంతృప్తి సంతోషము, ఉదారమైన వ్యవస్థాపనను తెలుపుచున్నది.

నేను మీ ఫ్యాక్టరీయందలి నిర్మాణమును ప్రతిచోట అతిపరిశుభ్రత, సంపూర్తిని చూచి సంతసించితిని. మీకును, మీ ఉద్యోగులకును నా హృదయపూర్వక అభినందనము."

చేయువిధానము


సిగరెట్లుచూచుటకు చాల మామూలువస్తువుగా యుండును కాని దానిని తయారుచేయుటకై విశాలమైన ప్రత్యేకనైపుణ్యమవసరము.

ప్రథమమున పొగాకును గురించి ఒకమాట. పచ్చిపొగాకు కొనునప్పుడు, ఫ్యాక్టరీనిపుణులచే చార్ మినార్ వంటి మేలుకరమైనసిగరెట్ల రకములు తయారుచేయుటకుపయోగించునదియా కాదాయని పరీక్షింపబడును. తరువాత ఆకులు పెద్ద పెద్ద పెట్టెలలోపెట్టి ఫ్యాక్టరీకి తీసుకొనిరాబడి పొగాకును మంచి స్థితితో యుంచుటకు సరిపడు, వేడిమి వత్తిడిగల ప్రత్యేక గోదాములలో యుంచబడును.

వాటి నుపయోగించు తరుణము వచ్చినప్పుడు, పెట్టెలను విప్పి, "చార్ మినార్" సిగరెట్ల కుపయోగింపబడు నికరమైన రకమునకు సరిపోవునా లేదాయని మరల పరీక్షించబడును.

తరువాత ఆకునుకోయుటకు వీలుగా నుండునట్లు పదును చేయుటకై సమమైన వేడిని, తడినిచ్చు ఒక ప్రత్యేక కమిషన్లో వేయుదురు. ఇందుకు చాల జాగ్రత అవసరము.


యంత్రముల ద్వారా కోత అయిన తరువాత ఆ ముక్కలన్నియు పెద్దపెద్ద యంత్రములలో ఆరుటకై వేయబడును. యీ యంత్రములలో పొగాకు ముక్కలు ఆరుటయేగాక దానిలో నుండు మలినము మరియు యితర అనవసర పదార్థములు తీసివేయ బడును. అన్నిస్థలములందు కోయబడిన పొగాకు శుభ్రముచేసి, అసలు పొగాకు మాత్రమే సిగరెట్లలోనికి వచ్చునట్లు ఏర్పాటు చేయనైనది. యిట్లు పరిశుభ్రము చేయుటయందు చాల శ్రద్ధ చేయుటచేతనే "చార్ మినార్" సిగరెట్లు యింత సౌఖ్య కరముగాయున్నవి.



కార్ఖాన

అద్భుతమైన యంత్రము

ఈ సిగరెట్లు తయారు చేయుటకుపయోగింపబడిన యంత్రములన్నియు మహాద్భుతమై, ఒక మాట్లాడుటతప్ప మిగిలినపనులన్నియు చేయునా యన్నట్లుండును. కోయబడిన పొగాకుపూర్తిగా తయారైన తరువాత, ఒక యంత్రముయొక్క ఒక కొనను అందించబడి మరియొకకొనకు రోలర్లద్వారా లాగబడి అంతులేని సిగరెట్ కాగితమునందు వచ్చి పడుచుండును. ఈ కాగితములందు "చార్ మినార్" సిగరెట్లు తయారుచేయు యంత్రముచే సమానమైన స్థలములందు, చార్ మినార్ ముద్ర ఎప్పుడు ఒకే స్థలమున వచ్చినట్లుగా




పొగాకు పదునుచేయు యంత్రము

అచ్చువేయబడి యుండును. ఈ పద్ధతి అపూర్వమైన నూతన యంత్రములద్వారానే కావలయునుగాని వేరువిధముగా కాజాలదు. యీ విధముగా నిమిషమునకు 1000 సిగరెట్లును తయారుఅగును. పొగాకు సిగరెట్ కాగితమును సమీపించిన తరువాత మరియొక పరియాయము యేమాత్రమైన దుమ్ముయున్నను వీల్చియింక నేమైన మైలయున్నయడల తీసివేయుటకై ఏర్పాటుగలదు.

పొగాకుతో నింపబడిన సిగరెట్ కాగితము ఒకగొట్టముద్వారా కొనిపోబడి సిగరెట్లును చక్కగా తయారుచేసి, ఒక చక్రముయొక్క వత్తిడిచే అంటించబడును. యీరీతిగా అప్పుడు ఒక పొడుగైన సిగరెట్ తయారగును. తరువాతయిది పదునైన కత్తులక్రిందికి నెట్టబడి సమముగా కత్తిరించబడును యిట్లు తయారైన సిగరెట్లు అంతులేకుండా పడుచుండును. వాటినన్నిటిని పెట్టెలలో పెట్టుటకై పళ్లెములలో తెచ్చెదరు. యీ పళ్లెములన్నియు జాగ్రత్తగా సమమైనవేడిమిగల ఒకగదిలో యుంచబడును. అందువలన సిగరెట్లుచెడిపోక త్రాగువారలకు ఆనందము గలిగించును.



ఖరీదుగల మంచి పొగాకు జిల్లాలనుండి తెప్పించబడును



కటింగు యంత్రము

The only Leading National *Bi-weekly* of the Andhra Provinces.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA
The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

Volume 12 | HYDERABAD -DECCAN | *Number* 80

Thursday 17 th February 1938

సుభాషుబోసుకు భారతీయుల అఖండ స్వాగతము


వక్రాకృతిగల ౫౧ యెడ్ల రథములో నాలుగుమైళ్లు ఊరేగింపబడిరి

దేశీయులకు భావికాంగ్రెసు అధ్యక్షుని కృతజ్ఞత

బార్డోలీ: ఫిబ్రవరి ౧౪

హరిపుర సమావేశమున కధ్యక్షులుగా రను న్నకోబడిన బాబు సుభాషు చంద్రబోసు గారు నిన్న సాయంకాలమిచ్చటికివిచ్చేసినపుడు సర్దారు వల్లభాయి పటేలు, దర్బారు గోపాల్దాసు, కవ కయ్యాలాలు దేశాయి మొదలగు అహ్వానసం ఘ సభాధికారులనేకులు బోసుగారికి స్వాగత మొసగిరి. బోసుగారిని పుష్పమాలాలంకృ తుల గావించి గొప్పఊరేగింపుతో సత్యాగ్ర హాశ్రమమునకు తీసుకవెళ్లిరి. తోరణములచే యలంకరింపబడి యుండెను. ఆశ్రమమునందు బోసుగారికి జరిగిన ఘనమగు స్వాగతానంతర ము బోసుగారు మోటారుద్వారా హరిపురము నకేగిరి.

హరిపురములో స్వాగతము



సుభాషుచంద్ర బోసు, సర్దారువల్లభాయి దర్బారు గోపాల్దాసుగార్లు ముస్లగుబారు బార్డోలినుండి ...

రథము–రథసారథి

చిత్రాలు పటేలుగారు దీక్షను వదలుట

గొప్పఊరేగింపు

రథము మొదలికారములునుండెను

లక్షమంది ప్రజలుచేరుట


చాలమంది ప్రతినిధులును ప్రేక్షకులును వచ్చుట

శ్వేతనగరము

బల్లి నిలుచుకావు

నగర పరిశుద్ధులు

సంస్థాన ప్రజా పరిషత్తు



నవసారి. ఫిబ్రవరి ౧౪

డా. ప. సీతారామయ్యగారి అధ్యక్షతక్రింద సంస్థాన ప్రజాపరిషత్తు సమావేశమారంభమైనది. మూడు తీర్మానములు ప్రతిపాదించబడినవి.

సంస్థాన ప్రజల స్వాతంత్ర్యమునకు పూర్ణసత్యము ప్రసాదించు టత్యవసరమను కాంగ్రెసు కార్యకారిణీ సంఘమువారి తీర్మానభాగమును ప్రశంసించుచు సంస్థానములందు కాంగ్రెసుసంఘము శక్తివంతము చేయుటకు గల తీర్మాన భాగము నిరసింపబడెను.

రాజకీయ నిర్బంధితులను విడుదలచేసినందులకు మైసూరు ప్రభుత్వము వారిని అభినందించుచు వెంటనే సంస్థానమునందు బాధ్యతాయుత ప్రభుత్వము స్థాపించుటకు తీర్మానింపబడినది. బ్రిటిషువారి పాలనములోనుండిన కొన్ని అజ్మీరు మార్వాడు గ్రామములను జోధపురము, జయపురమునకప్పగించిన విషయము నిరసింపబడినవి.

...లతో చిత్రింపబడెను. మహాత్ముని కుటీరమునకు పిమ్మట నొకలోతైన సల్లా యున్నది.

వల్లభాయిగారి కుటీరము

శ్రీమతి కస్తూరిబాయిగారి కుటీరము

అధ్యక్షుల కుటీరములు

విషయనిర్ణయ సభాశాల

బాలికల పాఠశాలమెట్టులు

ఊరేగింపు

వాద్యఘోష్యనినాదము

మహాత్ముని కుటీరము

గ్రామగ్రామములందు విద్యాసౌకర్యములకు,

గ్రామముల సర్వతో ముఖాభివృద్ధికి

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వ నిశ్చయము

గ్రామోద్ధరణమునకు కోటిరూప్యములు

విద్యాశాఖపై విరివిగా ధనము వెచ్చింపబడుట

లక్నో, ఫెబ్ర. ౧౫

సంయుక్త రాష్ట్రీ ప్రధానామాత్యులగు గౌ. శ్రీ గోవింద వల్లభపంతుగారు శాసనసభయందు ౧ మార్చి తేదిన ఆదాయవ్యయపట్టిక ప్రవేశపెట్టెదరు. కోటిరూప్యములు గ్రామోద్ధరణ విషయమునకు బడ్జెటు—ఆదాయవ్యయ పట్టిక-యందు ప్రత్యేకింపబడినటుల తెలియుచున్నది.

రాష్ట్రీయమునందు కొన్ని జిల్లాలలో మద్యపాన నిషేధము సంపూర్ణముగా ఆచరింపబడుచుండుటచే ౧౦ లక్షల రూప్యముల నష్ట మేర్పడను న్నటులను, మరికొన్ని ప్రజాభ్యుదయ ప్రణాళికలాచరింపజేయుటచే మరికొంతనష్టము కలుగవచ్చును. ఇంతేగాక విద్యావిషయమున వెచ్చింపబడుదానిలో కొన్ని లక్షలరూప్యములు హెచ్చించబడినవి. దీనివలన గ్రామములలో విద్యాప్రచార సౌకర్యము ఏర్పరచబడును.

ప్రభుత్వమున కొసగబడగలవు, ఇరుకు శాసనాంగికారాసంతరము పంచదారపైన కలుగులాభము స్టాంపుడ్యూటీ నష్టమును పూర్తిచేయ కలుగును,

జేళ్ల పరిపాలనా విషయమునందనేక మార్పులు జరుగనున్నను బడ్జెటునందుమాత్రము లోటు కలిగించకాలదుండును. ఈ సంస్కరణ వలన రెవెన్యూవ్యయము మితవ్యయశాఖలనుండి పూర్తిచేయుటకు నిశ్చయింపబడినది. అంతేగాక జేళ్ల సంఖ్య తగ్గించబడినది, నాలుగు జల్లాజేళ్లను మారా ప్రదేశములందు తాత్కాలిక అవరణ లేర్పరచుటకు, దీనివలన మిగులుధనమునుండి బోర్ట్సల్ సంస్థ నిర్వహింపబడుటకు నిశ్చయింపబడినది

...శిబిరముకడకు వచ్చినది. అచట భారత కాంగ్రెసు కార్యసంఘము సహ్వానసంఘము మున్నగు సంఘముల సభ్యులును యితర నాయకులును స్వాగతమొసగిరి.

బోసుగారు దర్బారుసాహెబుదర్యాజావద్ద రథములోనుండి దిగి...

మహాత్ముని కుటీరమునకు వెళ్ళుట

బర్మా బౌద్ధభిక్షులుగూడ స్వాగత మొసగుట

బోసుగారి కృతజ్ఞత

గాంధీ–బోసు సంభాషణ

పాండవుల అజ్ఞాతవాసపు స్థలము

ఇపుడు కనుగొనబడినది

సిలిగురివద్ద శాహకేగంజలో క్రింద ఇటుకలుగల ౧౦౦ అడుగుల ఎత్తుగల పెద్ద మట్టి ముద్దయొకటి కనబడినది. ఆ ఇటుకలను చూడగా అవి ఒక పాడుపడిన ఇంటివిగ కనుపించుచున్నవి. ప్రక్కనఎల్లప్పుడు నీరూరుచుండు ఒక చెరువున్నది. ఆ నీరు ఐదుప్రవాహములుగా చీలిపోవుచు మిచివదిలో కలియును. ఈచోటు విరాట మహారాజుయొక్క వాట్యకాలయని తలంచబడుచున్నది. ఇక్కడనే కీచకుని భీముడు చంపినట్లు చెప్పబడుచున్నది.

కొంచెము దూరములో మూడుపెద్ద బాయిలు కనబడినవి. ఈ బాయిలమీదనే పాండవులు అజ్ఞాతవాస కాలములో వంటచేసుకొనుచుండినట్లు చెప్పబడుచున్నది.

మరియు అనేక స్తూపములు, విష్ణు విగ్రహములు దొరకినవి. మంచిచెక్కడములు గలిగిన రాతిపలకలును దొరకినవి. వీటినిబట్టి మహాభారతకాలము నాటి విషయములను కనుగొనుటకై సమర్థులు ప్రయత్నించుచున్నారు.

ఐర్లెండులో డివెలరా పక్షపు అపజయము

సేనవలిస్టు పక్షీయుల జయము

డబ్లిను: ఫిబ్రవరి ౧౫

ఐర్లెండులో ఎన్నికలయందు లార్డు క్రెయిగవానుగారి పక్షము (సేషవలిస్టుపక్షము) సంపూర్ణముగ గెలిచినది. ఈ విజయార్థమును చెప్పుచు క్రెయిగవాను గారు డివెలరా ఇప్పుడు ఐర్లెండును బ్రిటనుతో సంయుక్తము చేయుటకూర్చి సంప్రతించుచున్నాడనియు, సేషవలిస్టు పక్షజయముచే ఇక ఆ విషయమై సంప్రతింపు కుడిచివేయబడిన దనియు చెప్పిరి

కాశ్మీరములో ఫెడరేషను ప్రతికూలప్రచారము

జమ్మూ: ఫిబ్రవరి ౧౫

"మేము ఫెడరేషనుకు ప్రతికూలమైన ప్రచారమును ఇదివరకేఏర్పాటు చేసినాము, ఇపుడు ఎదురు దెబ్బకు లొంగనంత దిట్టముగ చేయబడుచున్నది." అని కాశ్మీరు కాంగ్రెసు నాయకుడగు పండిత ప్రేమనాథ బజాజ్‌గారు చెప్పుచున్నారు. ఫెడరేషను ప్రతిఘటించు విషయములో హిందూ ముసల్మానులందరును ఏకమై యున్నారు. అని వారనిరి

గద్వాల సంస్థానములో మాఫీ యొసగబడినది

సంస్థాన ప్రభుత్వము ప్రకటన

గద్వాల ఫిబ్రవరి ౫,

గద్వాల సంస్థానములో అతికరువుతీరియున్నను రెండణాల మాఫీ యొసగబడలేదని పత్రికయందు ప్రకటింపబడిన వార్తను ఖండించుచు గద్వాల సంస్థాన తహసీల్దారుగారిట్లు తెలుపుచున్నారు;—

"గద్వాల సంస్థానము గ్రామములలో కౌలి సిరిబాగుకేసందున, అబీఫసలులో రైతులకు కొంతవరకు మాఫీల నొసగుట అవసరమని సంస్థాన ప్రభుత్వమువారు భావించుచునే యుండిరి. కాలము ముగియువరకు వర్షముపడునని నిరీక్షించుచునే యుంటిమి. అయినను వర్షముకురియు ఆశ తీరిపోవుటచే సర్కారు అబీ...

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K Balakrishna Reddy